
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు
MLA, ధర్మవరం
మాజీ ఎమ్మెల్యే దివంగత శ్రీ కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి &
శ్రీమతి కళావతమ్మ గార్ల ముద్దుబిడ్డ
మంచికి మారుపేరు మన యువనేత గుడ్ మార్నింగ్ హీరో
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు.
కోటి సూర్యప్రకాష్‌బాబు
M.A., Litt
రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్
శ్రీమతి కోటి సుధ
M.A., Litt
ZPTC మెంబర్, బత్తలపల్లి
కోటి గోపీనాథ్
వైస్ సర్పంచ్, బత్తలపల్లి
బత్తలపల్లి మం॥, శ్రీ సత్యసాయి జిల్లా.


శ్రీ కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి
HAPPY Birthday
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు
MLA, ధర్మవరం
సేవాతత్పరుడు ప్రజా హృదయనేత,
ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషిచేసి,
ధర్మవరం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన నిత్యకృషీవలుడు, పేద ప్రజల ఆశాజ్యోతి,
అందరినీ ప్రేమతో పలకరించే చిరునవ్వుల ప్రియతమ నేత ఎమ్మెల్యే
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి
యం.పి.పి. తాడిమర్రి
ఇందుకూరు నారాయణరెడ్డి
YSRCP నాయకులు, ముదిగుబ్బ



జనహృదయ నేతకు
HAPPY BIRTHDAY
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి
HAPPY Birthday Sir
Many More Happy Returns of the Day
శ్రీరస్తు ! శుభమస్తు ! శ్రీ
కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారూ 'హ్యాపీబర్త్‌డే సార్'
తిరుగులేని విజయాలు చవి చూడాలి మీరు
రెడ్డి గారూ రాబోయేతరం మీది కేతిరె
డ్డి వెంకటరామిరెడ్డి గారూ 'నవరత్నాల'తో మీరు జనం
వెంట 'గుడ్‌మార్నింగ్' అంటూ ప్రేమ పలకరింపు
కళకళలాడే మీ కళాహృదయానికి నిదర్శనం! జనం మీ వెం
ట మీ కలల పంట జననేత జగనన్న విజయ మంట
రాబోయే తరం మీదేనంట ఇది ముమ్మాటికీ నిజం
మిల మిల మెరిసే వెన్నెల చిరునవ్వుల కేతి
రెడ్డి వెంకటరామిరె
డ్డి గారూ! అందుకోండి మా ఆనందపు జన్మదిన శుభాకాంక్షలు.
సానే నరసింహారెడ్డి
YSRCP నాయకులు, ధర్మవరం
పెన్నం గోపీనాథ్
YSRCP నాయకులు, ధర్మవరం
గట్టం శ్రీనివాసరెడ్డి
YSRCP నాయకులు, బిగిచెర్ల
కె. సుధాకర్‌రెడ్డి
ZP వైస్ చైర్మన్
జి. ప్రతాప్‌రెడ్డి
వైస్ MPP, ధర్మవరం.
కె. బాలిరెడ్డి
ధర్మవరం.
















నేడు ఎమ్మెల్యే కేతిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే నివాసం వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లో అన్నదాన కార్యక్రమాలు, అనాథ ఆశ్రమాల్లో వస్త్రాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్‌పై విచారణ చేపట్టాలి

నల్లమాడ: మండలంలోని దొన్నికోట రెవెన్యూ గ్రామం పరిధిలో పంటల నమోదు (ఈ-క్రాప్ బుకింగ్)పై విచారణ జరిపించాలని రైతులు కోరారు. గురువారం ఆ గ్రామం పరిధిలోని బొగ్గలపల్లికి చెందిన పలువురు రైతులు మండల వ్యవసాయాధికారి సుమతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. తాము వేరుశనగ, కంది, వరి, మామిడి తదితర పంటలు సాగు చేసినట్లు తెలిపారు. పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ చేయాలని దొన్నికోట సచివాలయంలో విధులు నిర్వహించే వ్యవసాయ సహాయకుడికి పలు దఫాలుగా విన్నవించినా రాలేదని ఆరోపించారు. మరికొంత మంది రైతులకు చెందిన బీడు, బంజరు భూముల్లో పంటలు సాగు చేసినట్లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దీనివల్ల నిజంగా పంటలు సాగు చేసిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇంత వరకూ జరిగిన పంటల నమోదుపై విచారణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతులు నాగరాజు, వెంకటేసు, చంద్రయ్య, రామకృష్ణ, గంగులప్ప, ఆంజనేయులు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'పై శిక్షణ

గాండ్లపెంట: మండల కేంద్రంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి గురువారం తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొంటారన్నారు. జేసీఎస్ ఇన్‌చార్జులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

రూ.20 స్టాంపు రద్దు చేయాలి

ధర్మవరం అర్బన్: కోర్టులో పిటీషన్లకు రూ.20 స్టాంపు వేయాలని బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనంతపురం బార్ న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ధర్మవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడారు. కోర్టుల్లో రోజు వందల సంఖ్యలో న్యాయవాదులు తమ కక్షిదారుల తరపున పిటీషన్లు దాఖలు చేస్తూ రూ.1 స్టాంపు అతికించేవారన్నారు. ఈనెల 5వ తేదీ నుంచి రూ.20 విలువగల స్టాంపును అతికించాలని బార్ కౌన్సిల్ ఉత్తర్వులు జారీ చేయడం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని తరహాలో రాష్ట్రంలో స్టాంపులను పెంచుతున్నారని వాపోయారు. స్టాంపు రద్దు చేసే వరకూ ఉద్యమిస్తామని తెలిపారు.

ప్రజాధనాన్ని దోచుకుంది చంద్రబాబే

- ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజాధనాన్ని సొంత అవసరాలకు దారి మళ్లించిన ఘనుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం గ్రామసారథులు, సచివాలయాల కన్వీనర్లు, జేఏసీ కన్వీనర్లకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ద్వారా మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరడం ఎంతో గొప్ప విషయమన్నారు. గత నాలుగున్నరేళ్ల పాలనలో రూ.2.30 లక్షల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడారు. తనకల్లు మండలంలోని మొత్తం 15 వేల కుటుంబాలు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందినట్లు తెలిపారు. మండలంలో 8 వేల మందికి పింఛన్లు, 4,505 మందికి అమ్మఒడి, 6,561 మందికి ఆసరా, 3,148 మందికి చేయూత, 1,509 మందికి జగనన్న విద్యా దీవెన తదితర లబ్ధి చేకూరిందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలను అందిజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారని తెలిపారు. అలాగే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మండలంలోని 30 గ్రామాలకు రూ.40 కోట్లతో రోడ్లు వేయించామన్నారు. రూ.2.50 కోట్లతో సీజీ ప్రాజెక్టు కాలువ ద్వారా హంద్రీ-నీవా జలాలను మళ్లించి శాశ్వతంగా తాగు, సాగునీటి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. ఇప్పటికే హంద్రీ-నీవా జలాలతో అన్ని చెరువులను నింపినట్లు వివరించారు. నాడు-నేడుతో దాదాపు 50 ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించామన్నారు. రూ.3.50 కోట్లతో సీహెచ్‌సీకి అదనపు భవనాన్ని నిర్మించినట్లు చెప్పారు. 30 పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమించామన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

పలువురికి పరామర్శ

కొక్కంటిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దినకర్ నాయుడు తమ్ముడు సుకుమార్ నాయుడిని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే తమ్మిశెట్టివారిపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ కార్యకర్త కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో అగ్రి బోర్డు మండల అధ్యక్షుడు కొండా మల్లికార్జున, నాయకులు శ్రీనివాసుల నాయుడు, ఉమామహేశ్వర్‌రెడ్డి, రామ్‌దేశాయ్, నాగభూషణరెడ్డి, నిజాం, హేమశేఖర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, రహంతుల్లా, అలీ, రామమోహన్‌రెడ్డి, సమరసింహారెడ్డి, శ్రీనివాసులు, దొరస్వామి, తాహీర్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆహారం కోసం వేట

ఇటీవల భారీ వర్షాలు కురవడంతో శ్రీసత్యసాయి జిల్లాలోని పలు నదులు, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. ఇందులో విస్తారంగా చేపలు చేరడంతో నదిలోని పాములు, కొంగలు సైతం చేపల కోసం నిరీక్షిస్తున్నాయి. పుట్టపర్తి మండలం పెదపల్లి వద్ద ప్రవహించే చిత్రావతి నదిలోని ఈ దృశ్యాలను సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది.

– పుట్టపర్తి అర్బన్:



చేపల కోసం పొంచి ఉన్న పాము



చేపను పట్టుకునేందుకు నిరీక్షిస్తున్న కొంగ

ఇంకుడు గుంతలతో ఉపయోగం



బత్తలపల్లి వద్ద ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న అధికారులు

పుట్టపర్తి అర్బన్: ప్రభుత్వం నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల వద్ద ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలతో ఉపయోగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి మండలంలోని పలు సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ గుంతలతో వర్షపు నీరు ఇంకి భూగర్భ జలాలు పెంపొందుతాయన్నారు. వృథా నీరు రోడ్లపై ప్రవహించదని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో సచివాయం వద్ద రూ.50 వేలు ఖర్చు చేస్తూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తోందన్నారు. ఇందులో ఇప్పటి వరకూ మండలంలోని బత్తలపల్లి, నిడిమామిడి, వెంకటగారిపల్లి, జగరాజుపల్లి, చెర్లోపల్లి, గంగిరెడ్డిపల్లి తదితర 8 సచివాలయాల వద్ద ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, ఈఓఆర్డీ అశోక్‌కుమార్ రెడ్డి, సెక్రెటరీలు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే చర్యలు



వెంకటగారిపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసులు

బత్తలపల్లి: రానున్న సీజన్ అంతా ఎన్నికల వాతావరణం ఉంటుంది. గొడవలకు దూరంగా ప్రశాంతంగా ఉండాలని ఎస్ఐ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని వేల్పుమడుగు, వెంకటగారిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే మహిళా పోలీసు దృష్టికి తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అలా కాకుండా గొడవలు, ఘర్షణలకు దిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, మట్కా, మద్యం విక్రయాలకు దూరంగా ఉండాలన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నా, సరఫరా చేస్తున్నా తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాల్లో వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపొద్దని సూచించారు.

ఆర్థికసాయం అందజేత



ఈశ్వరయ్య కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న కేతిరెడ్డి సుప్రియ

బత్తలపల్లి: మండలంలోని యర్రాయపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సాకే ఈశ్వరయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భార్య కేతిరెడ్డి సుప్రియ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మృతుడి భార్య రామాంజినమ్మకు ఎమ్మెల్యే స్వగృహంలో రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఎటువంటి సాయానికి సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి దసరా వేడుకలు



పూజలందుకున్న లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుడు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుడి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుంచి పది రోజుల పాటు దసరా వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ పేర్కొన్నారు. గురువారం వారు ఆలయంలో విలేకరులతో మాట్లాడారు. నవరాత్రుల సందర్భంగా 10 రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరిస్తామన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు ముందు రోజు ఆలయ అర్చకులు, కమిటీని సంప్రదించి పూజకు ఇవ్వాల్సిన వస్తువులు అందించాలన్నారు. పూజ విధి విధానాలను తెలుసుకుని మరుసటి రోజున పూజలో పాల్గొనాలని సూచించారు. ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దేవి నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరిస్తామన్నారు. 15న స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి (బంగారు రంగు చీర) అలంకరణ, 16న బాలాత్రిపుర సుందరీ దేవి (గులాబీ రంగు చీర) అలంకరణ, 17న గాయత్రి దేవి (నారింజ రంగు చీర) అలంకరణ, 18న లలితా త్రిపుర సుందరీ దేవి (బంగారు రంగు చీర) అలంకరణ, 19న అన్నపూర్ణా దేవి (పసుపు రంగు చీర) అలంకరణ, 20న మహాలక్ష్మీ దేవి (గులాబీ రంగు చీర) అలంకరణ, 21న సరస్వతీ దేవి (ఆకుపచ్చ లేదా తెలుపు రంగు చీర) అలంకరణ, 22న దుర్గాదేవి (ఎరుపు రంగు చీర) అలంకరణ, 23న మహిషాసురమర్దని దేవి (ఎరుపు రంగు చీర) అలంకరణ, 24న రాజరాజేశ్వరీ దేవి (ఆకుపచ్చ రంగు చీర) అలంకరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

19న కనకదాస విగ్రహావిష్కరణ



పోస్టర్లను విడుదల చేస్తున్న కురుబ సంఘం నాయకులు

కొత్తచెరువు: ఈనెల 19న గోరంట్లలో కనకదాస విగ్రహావిష్కరణ ఉంటుందని కురుబ సంఘం నాయకులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో భక్త కనకదాసు విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న కురుబలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కురుబ సంఘం నారాయణ స్వామి, మల్లికార్జున, సామకోటి ఆది, వెంకటశివ, సూర్య, నారాయణ, ఆంజనేయులు, బాలకృష్ణ, రాము, జిల్లా నాయకులు కేశినేని ఆదినారాయణ, కిష్టప్ప, కమ్మన్న, అంగడి ప్రభాకర్, నాగరాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రామగిరి: మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్నట్లు సర్పంచ్ మీనుగ నాగరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్య క్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో పీడీ మాధవరాజులు

కనగానపల్లి: రాష్ట్ర స్థాయిలో జరిగే స్విమ్మింగ్ పోటీలకు కనగానపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్, పీడీ మాధవరాజులు తెలిపారు. స్థానిక పాఠశాలలో గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన గిరీష్ స్విమ్మింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. వీరిలో చందన, రేఖా, రక్షితా మొదటి మూడు స్థానాల్లో నిలిచి బంగారు, వెండి, కాంస్య పతాకాలను సాధించారన్నారు.

సీతాకోకచిలుకల అందాలు



బాపూ గీసిన చిత్రాలు కావు. చిత్రకారుల చేతుల్లో రూపుదిద్దుకున్న బొమ్మలు కావివి. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి సమీపంలోని అటవీ ప్రాంతం, పంట పొలాల్లో కనిపించిన రంగురంగుల సీతాకోకచిలుకలు ఇవి. ఒక పువ్వు నుంచి మరొక పువ్వు మీదికి ఎగురుతూ మకరందాన్ని ఆస్వాదిస్తున్న ఈ సీతాకోకచిలుకలు గురువారం సాక్షి కెమెరాకు చిక్కాయి.

– పుట్టపర్తిరూరల్:

నేడు ఎమ్మెల్యే పర్యటన

చెన్నేకొత్తపల్లి:మండలంలోని ప్యాదిండిలో శుక్రవారం నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరు కానున్నట్లు ఎంపీడీఓ గంగావతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

బీసీ జనగణన చేపట్టాలి

హిందూపురం: రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీసీ జనగణన చేపట్టాలని, ఇందుకు సీఎం వైఎస్ జగన్ చొరవ చూపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజినేయులు, అమానుల్లా కోరారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ అన్నిరంగాల్లో 81 శాతం ఓసీవర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని, అతితక్కువగా బీసీలు 8 శాతం మందికి మాత్రమే లబ్ధి జరుగుతోందన్నారు. విద్య, వైద్య తదితర రంగాల్లో బీసీలకు న్యాయం జరగాలంటే బీసీ జన గణన అవసరమన్నారు. జమీల్, తిరుపాల్, ఆసీఫ్‌బాషా, మహబూబ్‌బాషా,రవూఫ్, సుహెబ్, గంగాధరప్ప, సంజీవప్ప, అలీఖాన్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు


సత్తా చాటిన విద్యార్థులతో హెచ్‌ఎం కృపా సత్యరాజు, ఉపాధ్యాయులు

పరిగి: అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజ్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన మండల కేంద్రం పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అథ్లెటిక్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన డీ వంశీ, అదేవిధంగా కర్ణాటకలో జరిగిన జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడలో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించిన విద్యార్థిని సి తేజును అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు కృపా సత్యరాజు, డీ వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రమామణి స్మారక కళామందిరం ప్రారంభం

లేపాక్షి: మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రమామణి స్మారక కళామందిరాన్ని ఆ గ్రామానికి చెందిన విజయరావు గురువారం ప్రారంభించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం కోసం నాడు-నేడు కింద స్టేజ్ నిర్మాణం చేపట్టగా గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి రామానందన్ రూ.3 లక్షలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా నాడు-నేడు కింద స్టేజ్ -1 కింద మిగిలిన నిధులతో నిర్మించిన ఆర్చ్‌ను ప్రధానోపాధ్యాయురాలు సుధామణి ప్రారంభించారు. మండల కన్వీనర్ నారాయణస్వామి, రామానందన్ మిత్ర మండలి అనిల్, అశోక్, గంగరాజు, సురేంద్ర, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలిపై విచారణ


వైద్యురాలు, ఆరోగ్య సిబ్బందిని విచారిస్తున్న విచారణాధికారిణి డాక్టర్ పద్మలత

హిందూపురం టౌన్: హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రికి కాన్పు కోసం వచ్చిన గర్భిణిని తన సొంత ప్రైవేటు ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ వైద్యురాలు నాగసింధుపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. సంతేబిదనూరుకు చెందిన తులసి గతనెల 1వ తేదీ కాన్పు కోసం స్థానిక జిల్లా అసుపత్రికి వచ్చింది. అయితే గర్భిణిని గైనకాలజిస్ట్ డాక్టర్ నాగసింధు తన ఆస్పత్రికి రెఫర్ చేశారు. ప్రైవేటు ఆస్పత్రిలో అధిక ఫీజులు చెల్లించే స్థోమత లేక తులసీని కుటుంబ సభ్యులు కర్ణాటకలోని చిక్కబళాపురం ఆస్పత్రికి తీసుకెళ్లి కాన్పు చేయించారు. ఈ విషయంపై పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన డీసీహెచ్‌ఎస్ విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా ధర్మవరం ఏరియా ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మలతను నియమించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రోహిత్ కుమార్, ఆర్‌ఎంఓ రుక్మిణమ్మ సమక్షంలో విచారణ చేపట్టారు. డాక్టర్ నాగసింధుతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది నుంచి వివరణ తీసుకున్నారు. విచారణాధికారిణి పద్మలత మాట్లాడుతూ విచారణపై మూడు రోజుల క్రితమే బాధితులకు సమాచారం అందించామని, అయితే వారు హాజరు కాలేదని చెప్పారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


మృతుడి భార్య విజయలక్ష్మికి ఆర్థికసాయం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముదిగుబ్బ: మండల పరిధిలోని చెంచుగారిపల్లి తండాకు చెందిన వినోద్‌కుమార్ నాయక్ ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రూ.30 వేల ఆర్థికసాయాన్ని పంపించారు. గురువారం ముదిగుబ్బ మండల నాయకులు బాధిత కుటుంబానికి నగదు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇందుకూరి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేడు దేవరహట్టిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గుడిబండ: దేవరహట్టి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగనుంది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరవుతున్నట్లు ఎంపీపీ రాధమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యంజారేగౌడు గురువారం తెలిపారు. రోగులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సామాజిక తనిఖీలపై నేడు ప్రజావేదిక

హిందూపురం అర్బన్: ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీకి సంబంధించి శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రజా వేదిక కార్యక్రమం జరగనుంది. ఈమేరకు ఎంపీడీఓ నరేంద్ర కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు.

చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: ఉప్పిడిపల్లిసమీపంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో చెక్ డ్యామ్ నిర్మాణానికి గురువారం ఆ సంస్థ ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా బయటికి వెళ్లకుండా భూగర్భజలాలు పెంచేందుకు చెక్‌డ్యామ్ నిర్మాణం చేపట్టామన్నారు. సర్పంచ్ రామలింగమ్మ, ఎస్టీఎల్ ఆంథోనీరెడ్డి, ఇంజినీర్ మోహన్‌రెడ్డి, సంస్థ సభ్యులు రామకృష్ణ, అదినారాయణ, నాగానంద్, అనిల్, డైరీ సభ్యులు పాల్గొన్నారు.

సూరప్ప చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్‌లు

హిందూపురం: ఏపీ క్లీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.43 లక్షలతో సూరప్ప చెరువు కట్టపై జరుగుతున్న అభివృద్ధి పనులను హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్. దీపిక గురువారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ చెరువు కట్టపై ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు వాకింగ్ చేసేందుకు ట్రాక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కౌన్సిలర్లు షాజియా, నాగేంద్రమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు డిష్ చాంద్‌బాషా, జుబేర్, మన్సూర్, ఫైరోజ్, అక్రమ్, షబ్బీర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌకధాన్యం పట్టివేత

పెనుకొండ రూరల్: అక్రమంగా తరలిస్తున్న చౌకధాన్యాన్ని కియా పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. 44వ జాతీయ రహదారిపై అమ్మవారిపల్లి వద్ద గురువారం పోలీసులు తనిఖీ చేపట్టారు. ఆ మార్గంలో వచ్చిన వాహనాన్ని తనిఖీ చేయగా 47 క్వింటాళ్ల ప్రభుత్వ చౌక ధాన్యం కర్ణాటకకు రవాణా చేస్తున్నట్లు తేలింది. దీంతో బియ్యంతోపాటు వాహనాన్ని సీజ్ చేశారు. సోమందేపల్లికి చెందిన నలుగురు వ్యక్తులపై కేస్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

రొళ్ల: మండల పరిధిలోని అలుపనపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి అనే వ్యక్తి కర్ణాటక నుంచి మద్యం తరలిస్తుండగా గురువారం సాయంత్రం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ మధురామచంద్రుడు తెలిపారు. అతని వద్దనుంచి 20 (90ఎంఎల్) మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎంపిక

మడకశిరరూరల్: మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎన్నికల పర్యవేక్షకులు రామకృష్ణ, లతా రామకృష్ణ గురువారం తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా నాగరాజు, అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా జయరామిరెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా పుష్పలత, రాఘవేంద్రరావు, తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా వసుంధరమ్మ, కిశోర్‌కుమార్, మురళీధర్, శ్యాంసుదర్, ముద్దనాగప్ప, కార్యదర్శులుగా సరిత, జయరామ్, బాలరాజు, సిద్దార్థ, రవికుమార్, రామాంజినేయులు, సురేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

చెరువులో సిమెంటు బస్తాలు

చిలమత్తూరు: అభివృద్ధి పనులకు ప్రభుత్వం సరఫరాచేసిన సిమెంటు బస్తాలు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో కనిపించాయి. స్థానికులు వెళ్లి పరిశీలించగా సంచుల్లో ఉన్న సిమెంటు గడ్డ కట్టినట్లు తెలుస్తోంది. నిల్వ చేసిన బస్తాలు గడ్డ కట్టినందు వల్ల ఇలా పారవేశారా? ఇతర కారణాలు ఉన్నాయా? అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

దౌర్జన్యాలు ఆటవిక చర్య

పావగడ: దౌర్జన్యం, దాడి చేయడం ఆటవీక చర్య మాజీ మంత్రి ఎస్ మహేశ్ తీవ్రంగా ఖండించారు. తాలూకాలోని సింగిరెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల దళిత మహిళ కమలమ్మపై ఇతర వర్గాలవారు దాడి చేసి గాయ పరిచారు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి గురువారం ఆ గ్రామానికి చేరుకుని బాధిత మహిళను పరామర్శించారు.

కుర్చీల వితరణ

పుట్టపర్తిరూరల్: పుట్టపర్తి సమీపంలోని ఎనుములపల్లి హరిహర క్షేత్రానికి గురువారం వైఎస్సార్‌సీపీ అర్బన్ కన్వీనర్ రంగారెడ్డి కుర్చీలను అందజేశారు. సుమారు రూ.30 వేలు విలువైన కుర్చీలను అందజేయడంతో ఆలయ ధర్మకర్త శ్రీరాములు, బృందం సభ్యులు రంగారెడ్డిని అభినందించారు.

లోకాయుక్త తనిఖీలు

పావగడ: తాలూకాలోని అన్నలపురి ఆంజనేయ స్వామి ఆలయంలో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదుతో లోకాయుక్త అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. ప్రధాన అర్చకుడు సత్యనారాయణ, ఆలయ సమితి సభ్యుడు మల్లప్ప నుంచి వివరాలు సేకరించారు. గత ఆలయ సమితి హయాంలో బంగారు, వెండి ఆభరణాలు, నగదు మాయమైందని, 38 ఎకరాల మాన్యం అన్యాక్రాంతమైనట్లు శ్యామణ్ణ అనే ఓ భక్తుడు అందించిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త అధికారులు తనిఖీలు నిర్వహించారు.
























ధర్మవరం శాసన సభ్యులు
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు.
-Advt. Special Feature


HAPPY Birthday
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు
MLA, ధర్మవరం
సేవాతత్పరుడు ప్రజా హృదయనేత, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషిచేసి,
ధర్మవరం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన నిత్యకృషీవలుడు, పేద ప్రజల ఆశాజ్యోతి,
అందరినీ ప్రేమతో పలకరించే చిరునవ్వుల ప్రియతమ నేత ఎమ్మెల్యే
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
JCB రమణ
4వ వార్డు కౌన్సిలర్, ధర్మవరం
జయరామిరెడ్డి
YSRCP మండల కన్వీనర్, బత్తలపల్లి


మా ప్రియతమ ఎమ్మెల్యే గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు
సేవాతత్పరుడు ప్రజా హృదయనేత, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషిచేసి,
ధర్మవరం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన నిత్యకృషీవలుడు, పేద ప్రజల ఆశాజ్యోతి,
అందరినీ ప్రేమతో పలకరించే చిరునవ్వుల ప్రియతమ నేత ధర్మవరం ఎమ్మెల్యే
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
బగ్గిరి బయపరెడ్డి
YSRCP మండల కన్వీనర్, బత్తలపల్లి
బగ్గిరి త్రివేణి
MPP, బత్తలపల్లి


HAPPY Birthday
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు
MLA, ధర్మవరం
సేవాతత్పరుడు ప్రజా హృదయనేత, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషిచేసి,
ధర్మవరం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన నిత్యకృషీవలుడు, పేద ప్రజల ఆశాజ్యోతి,
అందరినీ ప్రేమతో పలకరించే చిరునవ్వుల ప్రియతమ నేత ఎమ్మెల్యే
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
సి. మనోహర్‌రెడ్డి
జొన్నలకొత్తపల్లి,
ముదిగుబ్బ మండలం
డి. అశ్వర్థరెడ్డి
జొన్నలకొత్తపల్లి,
ముదిగుబ్బ మండలం
సి. కరుణాకర్‌రెడ్డి
జొన్నలకొత్తపల్లి,
ముదిగుబ్బ మండలం


HAPPY Birthday Sir
జన్మదిన శుభాకాంక్షలు
ప్రజాక్షేమమే ధ్యేయంగా నేటి రాజకీయాలలో
కొత్త ఉత్తేజాన్ని నింపుతూ ప్రజలవద్దకే పాలన
అందిస్తున్న గుడ్ మార్నింగ్ ఐకాన్ స్టార్
ధర్మవరం ఎమ్మెల్యే
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి
ఇవే మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు. తెలుపుతూ... మీ...
Many More Happy Returns of the Day
పామల్ల రమేష్
YSRCP యువ నాయకులు
బత్తలపల్లి

క్లుప్తంగా

స.హ చట్టంపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సమాచార హక్కు పరిరక్షణ సంఘం నాయకులు

అనంతపురం కల్చరల్: సామాన్యుడికి బ్రహ్మాస్త్రంలా ఉండే సహ చట్టంపై అవగాహన అవసరమని సమాచార హక్కు పరిరక్షణ సంఘం నాయకులు అన్నారు. గురువారం సహ చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల అధ్యాపకుడు రామాంజనేయులు అధ్యక్షత వహించారు. సంఘం నాయకులు హొన్నూరప్ప, కంబదూరు నబీరసూల్, హుస్సేను పీరా హాజరయ్యారు. అనంతరం సమాచార హక్కు చట్టం పుస్తకాలు అందజేశారు.

‘కియా’ ఎస్ఐ బాధ్యతల స్వీకరణ



ఎస్ఐ రమేష్

పెనుకొండ రూరల్: కియా పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా గంట్ల రమేష్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు, జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

కార్మికులకు దుస్తుల అందజేత



నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పరిగి: దసరా పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పంచాయతీ పారిశుధ్య కార్మికులు 23 మందికి సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీపీ సవిత, ఎంపీటీసీలు లక్ష్మీ, లింగమ్మలు గురువారం రెండు జతలు చొప్పున నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతి, ఈఓఆర్డీ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి సాధిక్, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, మాజీ కన్వీనర్ జయరాం, ఎస్సీ సెల్ నాయకుడు శివశంకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ టీఎఫ్ మండల కమిటీ ఎంపిక



కిష్టప్ప



శ్రీనివాసులు

సోమందేపల్లి: మండల వైఎస్సార్‌టీఎఫ్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా లక్ష్మానాయక్, అధ్యక్షుడిగా కిష్టప్ప, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా చంద్ర శేఖర్ రెడ్డి, సుమలత, జలజాక్షి, అనంత లక్ష్మి, రేష్మా, జిల్లా కౌన్సిలర్లుగా శ్రీధర్ రావు, లింగారెడ్డి, షాజహాన్, మల్లీశ్వరి తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

15న మెగా వైద్య శిబిరం

రొద్దం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 15న మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి జీబీ విశ్వనాథ్ గురువారం తెలిపారు. బెంగళూరుకు చెందిన కావేరి ఆస్పత్రి నిర్వాహకులు ఆరోగ్య శ్రీ పథకం కింద గుండె జబ్బులు, బీపీ, జీర్ణాశయం, కాలేయ సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు వైద్య శిబిరం ప్రారంభం అవుతుందని, రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిత్యావసరాల అందజేత



సరుకులు పంపిణీ చేస్తున్న బ్యాంక్ మేనేజర్ నాగరాజు

రొళ్ల: ఆర్డీటీ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ నాగరాజు పేర్కొన్నారు. మండల కేంద్రం మధూడి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆర్డీటీ కార్యాలయంలో గురువారం రొళ్ల, అగళి మండలాలకు చెందిన 22మంది అనాథ మహిళలకు 36కిలోల బియ్యం, 12కిలోల చొప్పున రాగి, కందిబేడలు, గోధుమ పిండి, ఆరు లీటర్ల పామాయిల్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏటీఎల్ ఓబులేశు పాల్గొన్నారు.

పేదలకు వరం ‘జగనన్న ఆరోగ్య సురక్ష’



తనకల్లు: గందోడివారిపల్లిలో హెల్త్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



తాడిమర్రి మండలం ఎం.అగ్రహారంలో కళ్లద్దాల పంపిణీ



నల్లచెరువు మండలం తవళంమర్రిలో రోగులకు వైద్య పరీక్షలు

తనకల్లు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని తవళం గ్రామ సచివాలయ పరిధిలోని గందోడివారిపల్లిలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో నిపుణులైన ప్రభుత్వ వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా చికిత్సతో పాటు మందులను అందజేస్తారని తెలిపారు. ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ పూల నరసింహులు, నాయకులు శ్రీహరి రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, దొరస్వామి, రవి, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పేద ధనిక తేడా లేకుండా అందరికీ సమానంగా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు డీఎంహెచ్ఓ ఎస్వీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి మండలం కొట్లపల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. అక్కడ వైద్యం అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు ఉదయం ప్రత్యేకాధికారి సుభదాస్, వైస్ ఎంపీపీ రంగన్న, సర్పంచులు కుల్లాయిరెడ్డి, భారతమ్మ, మండల కన్వీనర్ నరసారెడ్డి, వైద్యాధికారులు నాగరాజు నాయక్, నాగదుర్గా తదితరులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ప్రజలకు ఉచిత వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈనెల 30 వరకూ జరిగే వైద్య శిబిరాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని వైద్య సేవలు పొందాలన్నారు. ఒక్కో వ్యక్తికి సుమారు రూ.5 వేలు వరకూ ఖర్చు చేస్తోందన్నారు. 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందజేస్తూ అత్యవసరమైన వారికి ఆరోగ్య శ్రీ పథకం కింద అత్యుత్తమ వైద్యాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. గురువారం కొట్లపల్లి, ఇరగరాజుపల్లి, రాచువారిపల్లి ,నూరగానిపల్లి గ్రామాలకు చెందిన 436 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నగేష్, సూపర్ వైజర్లు వెంకటరమణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల పరిధిలోని తవళంమర్రి, పంతులచెరువు సచివాలయం పరిధిలో గురువారం వైద్యాధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 308 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, నాయకులు వై.రమణారెడ్డి, ఎం.క్రిష్టారెడ్డి, సుధాకర, వైద్యాధికారులు అయినుద్దీన్, నాగార్జునరెడ్డి, సర్పంచులు స్వర్ణలత,అంజనమ్మ, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, సీహెచ్ఓ రామచంద్రారెడ్డి, హెచ్ఏ సూర్యనారాయణరెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

దొన్నికోటలో..

నల్లమాడ: మండలంలోని దొన్నికోట పంచాయితీ కేంద్రంలో గురువారం ‘జగనన్న సురక్ష’ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, మండల ప్రత్యేకాధికారి, శ్రీసత్యసాయి జిల్లా డీఈఓ మీనాక్షి మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యకరమంలో సర్పంచ్ రాగినేని సరస్వతి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున, మండల పరిషత్ కార్యాలయ ఏఓ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

తలుపుల: మారుమూల గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ కే.శ్రీధర్, వైద్యాధికారులు ముస్వర్‌బాషా, సల్మా అన్నారు. తలుపుల సచివాలయం-3 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు (కృష్ణారెడ్డి) పాల్గొన్నారు.

కదిరి టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు ఒక వరం లాంటిదని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అడపాల వీధిలోని మున్సిపల్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రణీత్ రెడ్డి, కౌన్సిలర్లు లింగాల కృపాకర్ రెడ్డి, రంగారెడ్డి, రాంప్రసాద్, అహమ్మద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైస్ ఎంపీపీ సాకే పార్వతి అన్నారు. గురువారం మండలంలోని మాల్యవంతం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎంపీడీఓ సాయిమనోహర్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ చూపరులను ఆకట్టుకుంది. అనంతరం వైద్యులు గంగిరెడ్డి, రామకృష్ణ, స్పెషలిస్టు డాక్టర్స్ గోపిక, సమీరారెడ్డి, వాసంతి ప్రజలకు వివిధ రోగాలకు చికిత్స చేశారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సీఎస్‌డీటీ శారద, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, వెంకటేష్, సూర్యనారాయణ, సీహెచ్ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గౌరమ్మ పాల్గొన్నారు.

ముత్యాలచెరువు గ్రామంలో..

కదిరి అర్బన్: మండల పరిధిలోని ముత్యాలచెరువు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచు శుభలేఖ ప్రారంభించారు. వైద్యులు వినోద్‌కుమార్, కావ్య, కిరణ్‌కుమార్‌లు రోగులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలోఎంపీడీఓ అంజనప్ప, నాయకులు విశ్వనాథ్, ఎంపీటీసీ లక్ష్మీబాయి పాల్గొన్నారు.

తాడిమర్రి: మండలంలోని ఎం.అగ్రహారంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఏబీ ఓబిరెడ్డి మాట్లాడుతూ.. వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో వైద్యాధికారులు 350 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సలు అవసరం ఉన్న 12 మందిని అనంతపురం పెద్దాసుపత్రి, ఇతర కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. అనంతరం కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కళ్లద్దాలు, పోషక బియ్యం, పాలు, గుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రోజ, ఆత్మకూరు సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, వైద్యాధికారులు కృష్ణప్రసాద్, జ్యోతిర్మయి, సల్మా, విజయ కుమారి, తహసీల్దార్ నాగరాజు, గ్రామ కార్యదర్శి రమేష్, ఆరోగ్య కార్యకర్తలు హర్షవర్ధన్ రెడ్డి, జానకిరామ్, ఏఎన్ఎం లక్ష్మీకాంతమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివయ్య, హరి, సన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తోందని ఎంపీపీ ఈటె రాము, ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. పెడబల్లి గ్రామంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన న్యూట్రీషన్ స్టాల్‌ను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు టి.సరస్వతి, ఎంపీడీఓ ఆదినారాయణ, వైద్యాధికారులు డాక్టర్ ఆసియా, డాక్టర్ ఆనంద్‌వర్ధన్, ఈఓఆర్డీ మనోహర్, ఉపసర్పంచ్ రామకృష్ణ, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, నాయకులు నారాయణ స్వామి, జి.శ్రీరాములు, పీహెచ్ఎన్ శాంతమ్మ పాల్గొన్నారు.

కొత్తచెరువు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరమని తహసీల్దార్ రామాంజినేయులు రెడ్డి, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మైలసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. దాదాపు 600 మంది రోగులకు వైద్య చికిత్సలు చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సిద్దారెడ్డి, సర్పంచులు ఇందిర, నరేందర్ రెడ్డి, ప్రకాష్, నరసింహా రెడ్డి, సచివాలయ కన్వీనర్లు గోపాల్ రెడ్డి, రంగారెడ్డి, ఎంపీటీసీలు, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

సానేవారిపల్లిలో..

ముదిగుబ్బ: మండల పరిధిలోని సానేవారిపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు నాగేంద్ర నాయక్, రాజేంద్ర ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కంటి చూపు సరిగా లేని వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీదేవి, రమణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్ సానే రంజిత్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు మస్తాన్‌రెడ్డి, సేవేనాయక్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండలం గోగివారిపల్లి గ్రామంలో సర్పంచ్ గోవిందరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైద్యులు వేణుగోపాల్, సునిల్, జ్యోతి మమత, డీలర్ శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు చింతల్‌రెడ్డి, ద్రోయి దాక్షి, సావబయ్య పాల్గొన్నారు.

కనగానపల్లి: ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందరికీ వైద్య సేవలు అందుతున్నాయని ఈఓఆర్డీ అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని కేఎస్ పాళ్యం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సచివాలయం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరం ద్వారా 280 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్, చైతన్య, సుధీర్‌కుమార్, ఎంపీహెచ్ఈఓ మనోహర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి అన్నారు. గురువారం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్పందన లభించింది. ఎస్ఎస్ గేట్ పీహెచ్‌సీ డాక్టర్ రవినాయక్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొని ప్రజలకు సేవలు అందించారు. రక్త పరీక్షలు బీపీ, షుగర్, డెంగీ, మలేరియా, టైఫాయిడ్, గర్భిణులకు పరీక్షలు, కంటి పరీక్షలు, నిర్వహించి మందులు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, ఈఓఆర్డీ అశోక్ నాయక్, సర్పంచ్ జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

36 మందికి కళ్లద్దాల పంపిణీ

అమడగూరు: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం అందుతోందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం మహమ్మదాబాద్ గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కింద వైద్య శిబిరం నిర్వహించారు. 356 మందికి ఉచితంగా చికిత్సలు చేసి, మందులను పంపిణీ చేశారు. 125 మందికి కంటి పరీక్షలు చేసి, 36 మందికి కళ్లద్దాలు అందజేశారు. మరో 6 మందిని కంటి ఆపరేషన్లకు రెఫర్ చేశారు. 72 మందికి ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ జయప్ప, సర్పంచ్ సునీత, ఎంపీటీసీ గంగులమ్మ, ఎంపీడీఓ మునెప్ప, వైద్యాధికారులు మోనా, అపర్ణ, సీహెచ్ఓ ఫకృద్దీన్, కార్యదర్శి సునియా, అన్వర్, సిభతుల్లా, ఉత్తప్ప పాల్గొన్నారు.



అమడగూరు మండలం మహమ్మదాబాద్ సచివాలయంలో ఆయుష్మాన్ కార్డుల పంపిణీ



కొట్లపల్లి సచివాలయంలో వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న డీఎంహెచ్ఓ ఎస్వీ కృష్ణారెడ్డి



కొత్తచెరువు: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు



చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లిలో పౌష్టికాహారాన్ని ప్రదర్శించిన అంగన్‌వాడీలు



ఎన్‌పీకుంట మండలం పెడబల్లిలో హెల్త్ కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బైక్‌ను ఢీ కొన్న ట్రాక్టర్.. ఒకరికి గాయాలు



గోరంట్ల: స్థానిక ఎస్సీ హాస్టల్ సమీపంలో కదిరి-హిందూపురం రోడ్డుపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రాజేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. ఇతను బైక్‌పై గోరంట్ల నుంచి గుమ్మయ్యగారిపల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తోన్న ట్రాక్టర్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన రాజేంద్రను తొలుత గోరంట్ల ఆస్పత్రికి, తర్వాత బెంగళూరుకు తరలించారు.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

హిందూపురం అర్బన్: పట్టణంలోని బైపాస్ రోడ్డులో గురువారం రాత్రి 10 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. పట్టణానికి చెందిన కట్టా చైత్ర(40),శ్రీ ఆద్య(7) బైక్‌పై రిలయన్స్ బంక్ సమీపంలో ఎగ్జిబిషన్‌కు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని బైక్ ఢీకొంది. ఘటనలో చైత్ర, శ్రీఆద్య తీవ్రంగా గాయపడగా స్థానికంగా ప్రథమ చికిత్స అనంతరం బెంగళూరుకు తరలించారు.

20న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని ఎస్ఎన్‌సీయూలో ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్ పోస్టు భర్తీకి ఈ నెల 20న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందని సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు గురువారం సూపరింటెండెంట్ కార్యాలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తులు, పోస్టుల వివరాలను అనంతపురం https:// ananthapuramu. ap.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవాలన్నారు.

కోర్సు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగాన్ని రద్దు చేసే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రిలేదీక్షలు ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మురళి, మంజునాథ్, ఐసా వర్సిటీ కార్యదర్శి రాజునాయక్ పాల్గొన్నారు.

నివాళి



మృతదేహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి

నల్లమాడ: మండలంలోని నల్లసింగయ్యగారిపల్లికి చెందిన సి.రామాంజనేయులు (36) బుధవారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిన ఘటనలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి, వైఎస్సార్‌సీపీ నేత దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రామాంజనేయులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి తల్లి క్రిష్ణమ్మ, భార్య లీలావతి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల కోసం ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

బత్తలపల్లి: మండలంలోని తంబాపురం గ్రామంలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. దాడిలో గ్రామానికి చెందిన నారాయణరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 50 (180 ఎంఎల్) మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వైద్యులు సమయపాలన పాటించాలి



సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు

అనంతపురం మెడికల్: వైద్యులు సమయపాలన పాటించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు సూచించారు. గురువారం సూపరింటెండెంట్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మధ్యాహ్న వేళల్లోనూ ఓపీ చూడాల్సిందేనన్నారు. ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఫార్మసీలో విద్యార్థులతో రోగులకు మందులిప్పించొద్దన్నారు. అనంతరం ఆస్పత్రిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం, తదితరులు ఉన్నారు.

మంచి ఆలోచనలతో మానసిక ఆరోగ్యం

మంచి ఆలోచనలతో మానసికంగా ఆరోగ్యం ఉంటారని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ వైద్య కళాశాలలో మానసిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ వైద్యనాథ్, డాక్టర్ దుర్గ, డాక్టర్ శంకర్, డాక్టర్ ఉమామహేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

అనంతపురం టౌన్: నగరంలో 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని డీఈఈ నాగేంద్ర గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డీ-3 సెక్షన్ పరిధిలోని రామ్‌నగర్, మారుతీనగర్, కోవూరు నగర్, జన్మభూమి రోడ్డు, మంగళవారి కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

‘ఐదుకల్లు’ను స్ఫూర్తిగా తీసుకోవాలి

రాప్తాడురూరల్: ఐదుకల్లు సదాశివన్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం సదాశివన్ వర్ధంతి కార్యక్రమాన్ని అనంతపురం రూరల్ మండలం సమతాగ్రాంలో నిర్వహించారు. సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్కూలు విద్య వరకు మాత్రమే చదివారన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై బాల్యంలోనే హరిజనోద్ధరణకు అహర్నిశలూ శ్రమించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం హాస్టల్ ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్థాపించిన హాస్టల్లో రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కూడా చదువుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు పాల్యం నారాయణ స్వామి, చిరుతల మల్లికార్జున, ఐదకల్లు రవీంద్ర, డాక్టర్ భానుకిరణ్, సూర్యనారాయణ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఎమ్మెల్యే చేయూత



విద్యార్థి తల్లిదండ్రులకు ల్యాప్‌టాప్ అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం ఎడ్యుకేషన్: అనంతపురం రూరల్ మండలం పూలకుంటకు చెందిన పేద విద్యార్థి సాయిప్రకాష్‌కు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేయూతనందించారు. సాయిప్రకాష్ తల్లిదండ్రులు ఉమాదేవి, ఫక్కీరప్ప కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల గ్రామంలో పర్యటించిన సమయంలో ఎమ్మెల్యేకు వారు సమస్యను విన్నవించారు. గురువారం అనంతపురం ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సాయిప్రకాష్ తల్లిదండ్రులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్‌టాప్ అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం, హిందూపురం పార్లమెంట్‌ల అధ్యక్షుడు మద్దిరెడ్డి నరేంద్రరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నరేష్ పాల్గొన్నారు.